ఖమ్మంజిల్లా పత్తుపల్లి తాలూకా లంక పల్లిగ్రామంలో భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా కబడ్డీ లాంగ్ జంప్ షాట్ పుట్ అటలలో గెలుగు రోజాపాటు పోటీలు నిర్వహింపబడినవి

మొత్తం 18 గ్రామాలకి చెందిన 18 టీములు కబడ్డీలోను 10మంది క్రీకాకిడలు లాంగ్‌జంప్‌లోను 9 మంది షాట్‌పుట్ పోటీలోను పాల్గొన్నారు కబడ్డీలో రామచంద్రరావు జంపడు టీము మొదటి బహుమతి లక్ష్మీ యువజన సంఘం టీము రెండవబహుమతిని గెల్చుకొనగా షాట్‌పుట్, లాంగ్‌జంప్‌లలో వత్తులకి చెందిన శ్రీ యం శేఖర్ ప్రథమ బహుమతిని లాంగ్‌జంప్‌లో ద్వితీయ బహుమతి శ్రీ బి వెంకటరెడ్డి షాట్‌పుట్‌లో శ్రీ యం రంగారావు గెల్చుకున్నారు ఈ పందెర్ముగా అంకపల్లిలో జరిగిన పెద్ద బహిరంగ సభకు శ్రీ కొండపల్లి హనుమాన్ ప్రసాద అధ్యక్షతవహించగా, శ్రీజలగం ప్రసాదరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు యువ జన సంఘాల కార్యకర్తలు శ్రీ మాచనేని వెంకటకోటేశ్వరరావు పతికరించిన వ్యాసం ఎంగా కార్యదర్శి శ్రీ ముత్యా వీరయ్యచౌదరి అటల పోటీల నిర్వహణకు పందించిన వివిధ కను తపించాడు. స్థానిక ప్రముఖులు యితర గ్రామాల పర్సన్‌లు, శ్రీయుతులు కొండపల్లి జగన్నాధరావు, పన్నంరాజు సత్యన్నారాయణరాజు, మల్లెల రామయ్య, ముత్యా సత్యన్నారాయణ, మాచినేని కృష్ణయ్య వల్లా క్యామసుందర రెడ్డిలు రిపబ్లిక్ దినోత్సవ సందర్భముగా జాలూకాస్థాయిలో అటపోటీలు నిర్వహించిన యువజనసంఘ కృషిని కొనియాడారు

ముఖ్య అతిథి శ్రీ జలగం ప్రసాదరావు మాట్లాడుతూ యువజన సంఘములుగా ప్రభుత్వానికి గ్రామాభివృద్ధి కార్యక్రమములు చేపట్టవలసినవియా, వాటి చేపట్టే ప్రతిపనికి కాను సహాయసహకారములని ప్రకటించారు

ప్రాథమిక విద్యాశాఖ సహాయ డిడి శ్రీ సి కృష్ణమూర్తి వందన సమర్పణతో సభ ముగిసింది

త్వరలో లోకాయత్

(1 వ పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శాసన మండలిలో చెప్పారు

వచ్చే ఫిబ్రవరి సమయంలో ఆర్థిక సాహిత్యంపై ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబిస్తూ ఆర్థిక సాహిత్యం ఛాలాలో పాటుగా, యువతరంలో హింసాత్మక భావాన్ని రెచ్చగొట్టే చిత్రాలు, సాహిత్యం వాటితోపాటుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా రహస్య కరపత్రాలు వంపిణీపై ఈ మూడింటిపైన ఆవసరమైన ర్యాలు తీసుకింటుంచి ముఖ్యమంత్రి చెప్పారు

రాష్ట్రంలో విపరీతంగా బూతు సాహిత్యం, ఆర్థిక

29 లక్షల యకరాలకు నీటి సౌకర్యం కల్పించే 32అదనపుపదకాలకు అవకాశం

గోదావరి జలాలపై ఒప్పందం వివరాలను వెల్లడిస్తూ ముఖ్యమంత్రి స్పష్టీకరణ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్ జనవరి 0

గోదావరి జలాల వినియోగంపై కుదిరిన ఒప్పందం వలితంగా ఆంధ్రప్రదేశ్‌లో నుమారు 29 లక్షల యకరాలకు యిరిగేషన్ సౌకర్యం కలిగించే 32 పథకాలను అదనంగా చేపట్టేందుకు అవకాశం వుందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న శాసనసభకు నమర్పించిన శ్వేతపత్రంలో తెలియ చేశారు.

[దీనికి సంబంధించిన పూర్తి సమాచారం ఇతర పేజీలో]

గోదావరి నదీజలాలకు సంబంధించి నంతవరకు ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేకంగా అనుకూలత ఉన్న రెండు ప్రాజెక్టులు, రిజర్వాయర్లు మాత్రమే ఉన్నాయి అవి గోదావరి ఉపనది అయిన మంజీరాపై గల నిజాంసాగర్, గోదావరిపై ప్రస్తుతం నిర్మించబడే పోచంపాడు, ఇకముందు నిర్మించడానికి పరిశీలించిన ఇచ్చంపల్లి ప్రాజెక్టులు ఇవికాక మంజీరా నదిపై నిజాంసాగర్‌కు దిగువన రెండు ప్రాజెక్టు పెన్‌గంగపై దిగువన పెన్‌గంగ ప్రాజెక్టు ప్రాణహిత నదిపై వర్ధ నిజ్రక ప్రాజెక్టులు

ఈ ప్రాజెక్టులన్నీ కూడా పోడు రాష్ట్రంలోని పరిపాలు ప్రాంతాలలో ఉన్నందున వాటి అంగీకారం లేదంటే ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ ప్రాజెక్టుల నిర్మాణం సాధ్యం కాదని ముఖ్యమంత్రి వివరించారు

నిజాంసాగర్ ప్రాజెక్టు

పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో మంజీరా నదిపై నిజాంసాగర్ ప్రాజెక్టు విస్తీర్ణం 1933 లో పూర్తి అయ్యింది ఈ ప్రాజెక్టు క్రింద అత్యధిక పొగా (1964 65లో) 2 76 431 ఎకరాలు 1961 నుండి 69 వరకు ఏగటున సంవత్సరానికి 2౦807 ఎకరాలలో పాక్ జరిగింది

రాష్ట్రాల పునర్విభజనత్వాత మంజీరా నది అంతరా రష్ట్రీయ నది అయింది అప్పటిను డి నిజాం సాగర్ ప్రాజెక్టు ఆయకట్టుకు ఈ రిజర్వాయర్ నుండి అనవసరంగా ఎక్కువ నీరును వదులు తున్నారనిమహారాష్ట్ర కర్ణాటక ప్రభుత్వాలు వాదిస్తున్నాయి ఈ ఆయకట్టు ప్రాంతంలో గల 620 చెరువుల ద్వారా 80500 ఎకరా లను సాగుచేయవచ్చునని ఆయకట్టు చివరి వరకు నీరు సరఫరా చేయవచ్చునని శ్వేత పత్రంలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

పోచంపాడు ప్రాజెక్టు

పోచంపాడు ప్రాజెక్టు నిర్మిస్తే ఆరిజర్వాయర్ క్రింది మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలు ముంపుకిగురౌతాయని, అందువలన దామ ఎత్తును తగ్గించాలని మహారాష్ట్ర ప్రభుత్వం వాదించింది ముందుతే ముంపుకు గురయ్యే ప్రాంతాలను ముందుగా వేసుకొన్న అంతనాల మేరకు పోచంపాడు దాం త్తు 1093 అడుగుల ఎంచే తగ్గిస్తే తెలంగాణా ప్రాంతంలో ఆధిపత్యంగ ఇరిగేషన్ సౌకర్యాలు అభివృద్ధి కావు

గత అక్టోబరులో కుదిరిన ఒప్పందం ప్రకారం పోచంపాడు డామ్ను 093 అడుగుల ఎత్తున నిర్మించడానికి మహారాష్ట్ర అంగీకరించింది ఈ రిజర్వాయర్‌లోని మిగులు నీటిని ఆంధ్రప్రదేశ్ తనకు తోచిన ప్రకారం వినియోగించుకోనడానికి కూడా మహారాష్ట్ర అంగీకరించింది

గోదావరిపై పైఠాన్ రిజర్వాయర్ ఎగువన పూర్ణాపై నిర్దేశ్వర్‌కు ఎగువన గోదావరి నీపినంతటి మహారాష్ట్ర వినియోగించుకొనటానికి ఆంధ్రప్రదేశ్ అంగీకరించింది

పోచంపాడుకు ఎగువన 60 శతకోటి ఘనపుటడుగుల నీటిని మహారాష్ట్ర వినియోగించు కొన్న వ్వటికి అందువలన ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు ఎంత మాత్రం భంగం కలగదని ముఖ్యమంత్రి ఈ శ్వేతపత్రంలో స్పష్టం చేశారు

ఇచ్చంపల్లి ప్రాజెక్టు

ఆంధ్ర వడ్‌లో గోదావరిపై ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణం వలన మహారాష్ట్రంలో 138400 ఎకరాలు మధ్య ప్రదేశ్‌లో 88700 ఎకరాలు ముంపిగిపోయే అవకాశం ఉన్నందున యీ ప్రాజెక్టు నిర్మాణానికి పై రెండు రాష్ట్రాలు కూడా అభ్యంతరాలు చెప్పినాయి

ఇతర నదీ ప్రాజెక్టులవలన ఇమ్మం వరంగల్ జిల్లాలో 4౦ వేల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యాలు లభించడమే కాక మీయు ఎగువాభ్ర ఎద్యుత్పత్తికి ఉన్న శక్తి చేసే అవకాశం లభిస్తుంది కాని మహారాష్ట్ర మధ్యప్రదేశ్‌తో అంగీకారం లేకుండా ఈ ప్రాజెక్టు నిర్మాణం అసాధ్యం

అందువలన మహారాష్ట్రతో ఆంధ్రప్రదేశ్ కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం లెండి దిగువ పెన్‌గంగ ప్రాణహిత ప్రాజెక్టులను ఉభయ రాష్ట్రాలు సంయుక్తంగా నిర్మించుకొనే అవకాశం లభిస్తుంది లెండి ప్రాజెక్టువలన విజూవాడ జిల్లాలో 26 వేల ఎకరాలకు, దిగువ పెన్‌గంగ ప్రాజెక్టువలన అదిలాబాద్ జిల్లాలో 58 వేల ఎకరాలకు ప్రాణహిత ప్రాజెక్టు వలన ఆదిలాబాద్ జిల్లాలో 6 60 లక్షల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యాలు లభిస్తాయి

పోచంపాడుకు దిగువన గోదావరిలో 3 0 శతకోటి ఘనపుటడుగుల నీటిని ఆంధ్రప్రదేశ్ వినియోగించు కొనవచ్చు ఇందువలన ఆంధ్రప్రదేశ్‌లో సుమారు ఐదులక్షల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యాలు లభించగల 24 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను సుమారు ఏడింశ్లల ఎకరాలకు ఇరిగేషన్ సౌకర్యాలతోపాటు 1200 మెగావాట్ల ఎద్యుత్పత్తికి ఉన్న శక్తి చేయగల మూడు ఇరి ప్రాజెక్టులను నిర్మించుకొనవచ్చు

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ చొరవతో కృషి చేసిన వలితంగానే గోదావరి నదీజలాల పం పిణీపై వివిధ రాష్ట్రాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందాలు కుదిరినాయని ముఖ్యమంత్రి శ్వేత పత్రంలో వివరించారు

గత డిసెంబరు 19 వ తేదీ ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశంలో యీ ఒప్పందాలపై సంతకాలు జరిగాయి

విజయవాడ ఆర్ టి ఆర్ ఏ మహిళా విభాగం ఆధ్వర్యాన జరిగిన రిపబ్లిక్ దినోత్సవ సభలో స్కూల్ విద్యార్థిని చేసిన చిరంజీవులు అనిత సునీత

అన్నా డి.యం.కె. తంతి తపాలా శాసన సభ్యుడు డి యం కె లో చేరిక

మదాసు జనవరి 29

అన్నా డి యం కె కోశాధికారి తిరువెళ్ళూరు వియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ ఎ యం దొరైరాజ్ నేడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి సమక్షంలో డి యం కె లో చేరినట్లు ప్రకటించారు

1972 లో శ్రీయుత ఎం రామచంద్రన్‌తో పాటు అన్నా డి యం కెను ఎదలివెళ్ళారు

పార్టీవిలికను దాన్మలైనవారి వలన నిరాశకు గురియ్యారు అందుచేత అన్నా డి యం కెను వదలి డి యం కెలో చేరుతున్నానని ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖలో ఆయన చెప్పుకొన్నారు

మేఘ్నా నదిలో రెండు నౌకల మునక

ఢాకా, జనవరి 29

కొమిలా జిల్లాకు చెందిన చంద్ పూర్ సమీపంలో వున్న మేఘ్నానదిలో నేడు ఒక ప్రయాణికుల మోటారు లాంచీతోపాటు 2 నౌకలు మునిగిపోవడంతో కొందరువ్యక్తులు మునిగిపోయి వుంటారని ఆందోళన చెందు

అఖిలభారత స్వాతంత్ర్య యోధుల మహాసభ

విజయవాడ జనవరి 31

అఖిలభారత స్వాతంత్ర్య సమ యోధుల మహాసభ బెంగుళూరులో ఫిబ్రవరి 10 11 తేదీలలో లాల్‌బాగ్‌లోని గ్లాస్ హౌస్‌లో జరుగుతుంది

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మహాసభను ప్రారంభిస్తారు

తోటన వరకి పెన్షన్లు యేర్పాటు చేయడానికి ఆహ్వానసంఘం కృష్ణాజిల్లా నుండి వెళ్ళవలసిన ప్రతినిధు పేర్లు తెలియపరచాలి అలాగే రైల్వే పాస్సు కన్సెషన్ పాలను తెప్పించవలసి యున్నది ఈ కన్సెషన్ పాసులు ఇతరులకు మారు అమ్మకం వీలులేదు స్వాతంత్ర్య సమరయోధులుమాత్రమే ఉపయోగించాలి అదు చేం వెంట రు 20 లు ప్రతివది రూపాయలు ప్రతినిధి దినుం ుభకు వెళ్ళవలసిన వాడి పూర్తి అడసుతో ఈ క్రింది చిరునామాకు ఎందుకు పంపాలి

కార్యదర్శి సదుపూదనరావు అధ్యక్షులు కృష్ణాజిల్లా స్వాతంత్ర్య సమరయోధు సంఘము మచిలీపట్నం విజయవాడ 10

నర్సాపురంలో లంచాల నిరోధక చర్యలు

నర్సాపురం జనవరి 30

ఎక్కిమగోదావ జిల్లా నర్సాపురం పట్టణంలో పెద్ద ఎత్తున లంచా నిరోధక దర్యాప్తు చేపట్టారు అందుకుగాను మున్సిపల్ కమిషనర్ హెల్త్ సబ్‌బంది విర్వహిం కృష్ణ చేస్తున్నారు

ఎప్రణంలోరగుజ్జాగ్రత్తలుకొరకు వ్యాపార సంస్థలలో రోక టేకాలు వేయించుకోవలసిందిగా మున్సిపల్ కమిషనర్ కోరారు

ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ కూడా రాబోయే మూడు నెలలో కలరా వ్యాపించే సూచనలు హెల్త్ స్టాఫ్ ఒక ప్రకటన చేశారు

పట్టణంలోకి కొత్తగా వచ్చిన పదారాను తొలగించి మైక్‌లద్వారా కరపత్రాలద్వారా ప్రజలలో వ్యాదినిరోధక చర్యల గురించి ప్రచారం చేస్తున్నారు ఏ ఏ)

ఘర్షణలో 5 గురి మృతి

బీహార్ షరీఫ్ జనవరి 30

ఇక్కడకు పదికిలోమీటర్ల దూరంలో మన్న నూర్‌సారీ పోలీసుస్టేషన్ క్రిందవున్న బాలచండ్ అనుగ్రామంలో ఇరువర్గాల మధ్య జరిగిన సంఘర్షణ ఫలితంగా 5 గురు మరణించారు మరో 6 గురికి తీవ్రంగా గాయాలు తగిలాయి

ఒక వర్గపు రైతులు మరో వర్గపు ఇంటి వారిపై దాడిచేసి ఫలితంగా ఈ ప్రమాదం జరిగింది ఈ ఘర్షణలో అధిక శక్తివంతమైన బాంబులను వినియోగించారు

కేడియో

ఆదివారం ఫిబ్రవరి 1
శక 1891 *** మాఘ 12

హైదరాబాద్ (ఎ)

1౦౩4 మీ (740 కి హె)

6 00 వందే మాతరం 6 10 భక్తిరంజని 7 00 వార్తలు 7 10 సినీ పాటలు 7 40 చిత్రసీమ ప్రేమనగర్ కోడలు దిద్దిన కాపురం రాంరహీం కోడెనాగు 8 30 ఎమ్ ఎస్ వసంతకుమారి గానం 9 00 నిశ్శబ్ద సాటకం 9 45 తీన్‌మూవు పాట 9 50 చిత్రసీమ (1 45) ఎన్నో పాఠశాలకు - ఎదండి మూద్దాం రాష్ట్రాన్ని రూపకం) 1_00 చిత్రసీమ కన్నవారి కలలు జయసింహ బొబ్బిలి యుద్ధం దేవుడమ్మ జీవకారంగం 1 30 రంగవల్లి 2 10 బాల నోవెం 3 00 అన్నదమ్ములు 3 30 కథ - సంక్షిప్త శబ్ద చిత్రం 5 30 లలిత సంగీతం 6 45 సంగీత సుధ - ఎలి కుంజుమణి పేమ్ము 8 00 మీకు కోసం 8 30 హాస్యం 9 00 హాస్యోత్సవం 9 30 కాలస్త్రీకర మాహాత్మ్యం హరికథ 10 0 వాతావరణ మూదన (వసారసమాప్తి

విజయవాడ

857 1 మీ 840 కి హె)

6 00 వందే మాతరం సుప్రభాతం (వసార విశేషాలు 6 10 భక్తి రంజని దేశభక్తిగీతం అన్నమ్మ రామాయణ కీర్తనలు సన్నుతి గీతాలు 7 15 ఆనందదేవాయి 7 30 పదునవేడి - పురాదరు దానుల జీవితాన్ని చిత్రించే సంగీత రూపకం 8 30 బొమ్మరిల్లు 9 00 వార్తలు 9 30 సంగీత సుధ - మహారాజపురం సంతానం 11 45 ఉన్నత పాఠశాలకు 1 00 చిత్రతరంగిణి 2 10 కోటివర్షి వ్రకాశావు వయొలిన్ డై నీహారవాత్మ మృదంగం 3 00 అన్నదమ్ముల కథ సంక్షిప్త శబ్ద చిత్రం 5_30 కన్నడ సంగీతం 6 45 హిందీ పాఠం 6 30 యువవాణి 7 45 హైదరాబాదు వలె 8 00 వరస ఎనోదిని 8 15 సీతావతిగారి సంసారం రూపా వాహకూయకం 9 30 పాటిక 10 30 ప్రసార సమాప్తి

విశాఖపట్టణం

322 6 మీ (936 కి హె)

(ప్రసారము

6 00 వందేమాతరం మంగళధ్వని 6 0) భక్తిరంజని శ్రీ నూన్యుస్తుతి, ముప్పైనము ను డి శ్రీయుక్త వితరం సంగీత ప్రబోధించే కీర్తనలు త్యాగరాజ భక్తిగేయాలు పుస్వాంశి భక్తిగేయాలు 7 55 మంద్ర సంగీతం కె ఎ గోపాలకృష్ణ గానం 7 45 మధురిమ

(ప్రసారము 11

1 00 మధురుంజరి

(1 11 ప్రసారాలలో మిగిలిన కార్యక్రమాలు విజయవాడ వలె)

(ప్రసారము I14

5 30 గిరిజనుల కార్యక్రమం 6 45 చిత్తరంజని 8 00 తెలుగు భాషపై ఎమిళ కన్నడ భాషల ప్రసారం - కి వి కథ - సంక్షిప్త శబ్ద చిత్రం 6 30 లలిత సంగీతం 9 45 సంగీత సుధ - ఎలి మనోర జని శోకల కోరిన పాటలు 10 30 వాతావరణ మూదన ప్రసార సమాప్తి

(మిగతా కార్యక్రమాలు హైదరాబాద్ వలె)

అప్పు లభింపను

మీ వ్యాపారాభివృద్ధికి ఆకర్షణీయమైన మరకులపై రిడ్డింగ్ వ్యాపారం, షాపుల భూములు తీసేట్లు ప్లాంటేషన్స్ మిల్స్ ఫ్యాక్టరీస్ పబ్లిక్ & ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల మొదలగు వాటిపై అప్పు లభింపను

ఇ గ్గిపుటొనే త్వరపడండి లేక వుత్తర రిందండి

Tirupati Finance Corporation
728 Parekh Market,
39, J S S Road,
Opera House, Bombay 400004
Phone: 382016

"ర. 10,000 విలువగల బహుమతులు గెలవండి"

రు 10 000/ నగదు బహుమతులు పెనిసిల్ స్కూటర్, 4 ట్యాండ్ము హీ ఫీ ట్రాన్సిస్టర్ 3 ట్యాండ్ము ఆల్‌వరలు ట్రాన్సిస్టర్ వాచ్, కెమేరా మొదలగునవి ఏ కంపెనీస్టు ద్వారా పొందండి



క్షేత్ర : 27 (ఇరువదిఏడు) నుండి 35 (ముప్పది ఐదు) వరకు గల అంకెలను ఖాళీ దసరపు గళ్ళలో ఎటు కూడినా మొత్తం 93 (తొంభదిమూడు)వచ్చులాగున ఉపయోగించాలి

ముగింపు తేదీ 15_2_76 తెరచు తేదీ: 18_2_76

మీ జవాబులు పూర్తి చిరునామాతో ఇంగ్లీషులోగాని హిందీలోగాని పాడకార్డుపై క్రాసి పంపాలి ఒక కార్డుమీదము ఒక జవాబు మాత్రమే క్రాయాలి కంపెనిపై యిచ్చిన వివరణలు ప్రకారం ప్రతి పరీక్షలోను బహుమతులు పొందుతారు ఈ విధ యమే చివరది మాకు చేరిన మొదటి ఫుంట్రీదారునకు రు 100/- లు ప్రత్యేకముగా ఇవ్వబడును పలితాలకై 60 పైసలు పోస్టలుస్టాంపులు పంపండి

The Advt Manager, Business Syndicate,
P B No 1087, DELHI-110006

DAM/76

దిసింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

ఈ క్రింది స్థలాలలో స్వంత డంపింగ్ ట్రక్కులతో కోకును ట్రాన్స్ పోర్టు చేయుటకు స్వంత డంపింగ్ ట్రక్కు ఉన్నవని ధృవపరచ బడిన (రిజిస్ట్రేషన్ సెంబరు) ప్రవిడ్డి చెందిన కాంట్రాక్టర్ల నుండి సీలుచేసిన కెండ్లు కొరుచున్నాని గనులలో ఉత్పత్తి చేయబడిన బొగ్గును 1-4-1976 నుండి ఒక సంవత్సర కాలం కంపెనీ మేనజిమెంటు చెప్పిన స్థలాలకు లారీలలో ఎగుమతి చేయుట

I బెల్లంపల్లి డివిజన్ (అదిలాబాద్ జిల్లా)
1 సోమగూడెం నెం 1 ఇన్‌క్లైయిన్ నుండి ఎం కిట్ సిఎస్ సి
-డిట్టో- నుండి కాంతిఖని సిఎస్ సి

II మండమర్రి డివిజన్ (అదిలాబాద్ జిల్లా)
1 కె కె 2 ఇన్‌క్లైయిన్ నుండి సి ఎస్ సి కె కె 1 వద్ద

III రామకృష్ణపూర్ డివిజన్ (అదిలాబాద్ జిల్లా)
1 ఆర్ కె 4 ఇన్‌క్లైయిన్ నుండి సి ఎస్ సి కె కె 5 వద్ద
-డిట్టో- నుండి సి ఎస్ సి కె కె 1 వద్ద
2 ఆర్ కె 4 ఇన్‌క్లైయిన్ నుండి సి ఎస్ సి కె కె 5 వద్ద
-డిట్టో- నుండి సి ఎస్ సి కె కె 1 వద్ద

కెండరు పిట్టుకు పాలా క్రింద రు 2౧/ లు చెల్లించి పొంద వచ్చును ఈ మొత్తం తిరిగి యివ్వబడదు

సీలు చేసిన కెండరు కవరుపై కెండరుదారు తాను ఒక్కొక్క వనికి ఎర్నెస్టుమనీ డిపాజిట్ క్రింద రు 1000/ జతురది ఏడిషనల్ జనరల్ మేనేజరు వారి కార్యాలయం బెల వనికి 18 2 1976 న గాని ఆలోపు గాని చేరునట్లు పంపాలి గడంలోని ఎర్నెస్టుమనీ డిపాజిట్ తిరిగి యివ్వబడదు

ఎర్నెస్టుమనీ డిపాజిట్ రసీదు లేకుండా మరియు నిర్ణీత తేదీ తరువాత వచ్చిన కెండర్లు అంగీకరించబడవు

ఎట్టి కారణము కెబడకనే ఏ కెండరునైనా అంగీకరించుటకు లేదా నిరాకరించుటకు అడిషనల్ జనరల్ మేనేజరు బెల్లంపల్లి వారికి కలదు

అడిషనల్ జనరల్ మేనేజర్
దిసింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
బెల్లంపల్లి పోస్టు
అదిలాబాద్ జిల్లా

133 Advt/75 76

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారెస్టు డిపార్టుమెంటు

ప్రొద్దుటూరు డివిజన్

వేలము నోటీసు

ఇందు మూలముగా యావన్మందికి తెలియచేయడమేమనగా ప్రొద్దుటూరు ఫారెస్టు డివిజనులోని 1976 77 వ సంవత్సరపు వంట చెరుకుతునువులు కాటిమానులు తంగేడు రేంజ్‌లో యావిట్ల 18 2-1976వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రొద్దుటూరు డివిజనర్ ఫారెస్టు ఆఫీసులో ప్రొద్దుటూరు డివిజనర్ ఫారెస్టు ఆఫీసరు లేక వారిచే నియమింపబడిన తారివల్ల బహిరంగముగా వేలము వేయబడునని తెలియ చేయడమైనది

ఇతర వివరములకు ప్రొద్దుటూరు డివిజనర్ ఫారెస్టు ఆఫీసరు వారితోగాని లేక బద్వేల్, పోరుమామిళ్ళ వనిపెరట ప్రొద్దుటూరు ముద్దనూరు-పారెసు రేంజర్ వర్తిలోగాని సంప్రదించి వలసినదిగా కోరడ మైనది

(సం) అన్వర్ హుశేన్
డివిజనర్ ఫారెస్టు ఆఫీసరు
ప్రొద్దుటూరు

DIPR 133/76

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు (రహదార్లు మరియు భవనములు) శాఖ

చీఫ్ ఇంజనీరు వారి కార్యాలయము

ఎర్రమంజిల్, హైదరాబాదు-500004

చిట్ టెండరు నోటీసు

No 6398/T2/TA1/76 4
తేదీ 18 1 1976

ఈ క్రింద షదులాంచన వనికి సీలువేసిన పెండర్లు రెండవ తరగతిలోను ఆపైన రిజిస్టరైన కాంట్రాక్టర్లవద్ద నుండియు పేరుపొందిన వర్క్‌నుండియు మరియు చీఫ్ ఇంజనీరు వారిచే ఆనుమతింపబడిన కాంట్రాక్టర్లవద్ద నుండియు చీఫ్ ఇంజనీరు (రహదారు మరియు భవనములు) శాఖ వారిచేగాని లేక వా చే నిర్దేశింపబడిన అధికారిచే గాని తేదీ 20 3 1976 సాయంత్రము 3 00 గంటల వరకు తీసుకొనబడి అదేరోజ సాయంత్రము 3 30 గంటలకు తెరువబడును

నెంబరు	పని పేరు	అంచనా వెల	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) వారిపేరు	కెండరు వ్రతములు కొనదగు ఖరీదు అమ్మకపు వస్తువులతోసహా	డిపాజిట్ చేయవలసిన మొత్తము
1	2	3	4	5	6
	అప్పికట్ల - జుపల్లి రోడ్డుపై మైలు 2/6వద్ద తుగభద్ర కాలవపై ఆర్.సి.సి.వంతెన పునర్నిర్మాణము గుంటూరుజిలా	24 900/-	గుంటూరు ఆర్ అండ్ బి	రు 104౦౦0	రు 1 200/-

కెండరు వత్రము కొరకు దరఖాస్తులు చీఫ్ ఇంజనీరు (రహదార్లు మరియు భవనములు) హైదరాబాదు వారికి కెండరు వత్రముల ఖరీదును 882 పబ్లిక్ వర్క్సు రెమిటెన్సు III ఆర్డర్ రెమిటెన్స్ ద్వారాకాని పైన చూపబడిన గిర్కూటివ్ ఇంజనీరు వారిపేరు చెల్లించిన రసీదుతోను మరియు రిజిస్టరైన్లు తెలుపు ధృవపత్రములతోను తదనంతరి తేదీ 20 2 1976 ఉ 10 గంటలకు లోపుగ చేరు ట్లు పంపవలెను

కెండరు వత్రము తేదీ 3 1976 నుండి 6 3 1976 వరకు చీఫ్ ఇంజనీరు (రహదార్లు మరియు భవనములు) వారి కార్యాలయములో కార్యాలయము వని చేయు వమయములో ఇవ్వబడును కెండరు వత్రము ఖరీదు బ్లి వస్తిరుల్లోను తావను ఇవ్వబడదు లేక తదనంతర పిలుపులకు వరిశెలదబడదు

పై పేరు వత్రములు బోస్టుద్వారా పంపబడివు ఏ ఒక్క కెండరూ లేక అట్టి కెండర్లు ఏ కారణము శెబడకుండి తిరస్కరించు అధికారము చీఫ్ ఇంజనీరు వారు కలిగి యున్నారు ఎవరిపేర ఎవి విర్ణయమగునో ఆకర్షాలకు ఆ విషయం తెలియ నెపుడు రు 1/ 200/- అదనపు ధరావతు సొమ్ముగా చెల్లించవలెను

ఏ అనంతర కారణములచేనైనను కెండర్లు స్వీకరించు శేదీన కార్యాలయము మూయబడిన యెడల కెండర్లు తిరిగి కార్యాలయము వనిచేయు రోజున విర్ణయించబడిన వేయందు స్వీకరింపబడును

చీఫ్ ఇంజనీరు
రహదారులు మరియు భవనములు
హైదరాబాదు

DIPR-148/76

చర్చల ద్వారా అంగోలాపై ఒప్పందం

ఇజ్వెస్టియా ప్రకటన

మాస్కో జనవరి 29

అంగోలాలో సంక్షోభపరిష్కారం ద్వారా ఒప్పందం కుదుర్చుకోవడానికి వయత్నాలు జరుగుతున్నట్లు పోస్ట్ యూనియన్ ఎన్నడూ వ్యతిరేకించలేదని ఇజ్వెస్టియా నేడు వాసింది

అంగోలాలో విజమైన స్వాతంత్ర్యానికి అడ్డంకి ఆవిర్భవించి దీర్ఘకాల శిక్షణలు కొనసాగించే ఉద్యోగాన్ని వమిచేసే కార్యకలాపాలను బోస్టుటీ యూనియన్ అంగీకరించిందని ఇజ్వెస్టియా తెలిపింది

క్యూబా విప్లవోద్యమం - పూర్వరంగం

2 వ పేజీ తెరువాయి)

దింది ఈ విషయాన్ని గుర్తించే వండర్యంగా 1920 లో కొద్దిమంది వ్యక్తులతో తొలి మార్క్సిస్టు - లెనినిను (గ్రూపును ప్రారంభించిన చారిత్రక ప్రాధాన్యం కలిగిన పునత బాలిన్ మేయాలకు చెందుతుంది అన్నాడు హైదర్ తన వివేచికలో మహత్తర నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 1930 దశకంలో జరిగిన పోరాటం ఎంతో పోరాటకాలం నాటికే కమ్యూనిస్టుల నాయకత్వాన మన కార్మికవర్గం ప్రముఖ పాత్ర వహిస్తోంది అన్నాడాయన

హైదర్ నివేదికలో పొత కమ్యూనిస్టులకు సంబంధించిన మరొక్కొన్ని ప్రస్తావనలు కూడా వున్నాయి జూలై 26 ఉద్యమాన్ని వాష్టించిన పొపులిస్టువార్టీ (పూర్వపు మార్క్సిస్టు లెనినిస్టువార్టీ వేదు) కి బోటి పెద్దయా కొందరు చేస్తున్న దుష్ప్రచారానికి నిరై న వమాధానాలు ఆ ప్రస్తావనల్లో మనకి కనిపిస్తాయి

తొలి కమ్యూనిస్టుల పాత్ర

నమరశీలురు దీక్షాపరులైన క్యూబన్ కమ్యూ స్టుల ఖ్యాతం ఉన్నప్పటికీ రాజకీయరంగంలో వారిని ఏకాకులను చెయ్యడంలో బాస్టూనాపార్టమా నామ్రాజ్యవాదమూ ఎంతయం సాధించగలిగాయి ఏ మాత్రం మినహాయింపూ లేకుండా బాస్టూనా పార్టీలన్ని కమ్యూనిస్టుపార్టీతోనూ ఎంతమైనఅవగాహనరాదనిచిత్రీకరిస్తూ రిదాయి మన జాతీయ విధానంపై సామ్రాజ్యవాదం పూర్తి పైత్తనం సాధిం ంది 1933 జులై 2౦ తు ముందు దేశంలో పుస్నపరిస్థితి పరిగా యిదీ

మార్క్సిస్టు లెనినిస్టు పార్టీకి తరుకు ఊగుగా దేశంలో సాయుధ ఉద్యమానును విర్వహించే సాధన పంపత్తులు గాని అంతటి బల ప్రవత్తులు గాని అందుకు అవనరమైన జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు గాని లేవు బ్యూదల్ అప్పుడున్న పరిస్థితుల్లో యిం దు కు పూనుకోవడమంచే ఆది అనవసరమైన జన మారణకాండకూ కల్లోలానికి మా ంమే దారితీసి వుండేది

పై దెర్ నివేదిక లోని మనకి ఆసక్తి దాయకము గుణపాఠప్రాయమూ అయిన ఒకభాగం వుంది అది తన నాయకత్వాన సాయుధ పోరాటాన్ని ప్రారంభించిన యువ విప్లవ కర్తలతో సంబ దించిన భాగం

విజయవంతమయిన అక్టోబరు విప్లవా నంతరం లెనిన్ మేయాల నాయకత్వాన దేశంలో వాగించబడిన కమ్యూనిస్టు విద్ధాంత బోధన శిక్షణలు కమ్యూనిస్టు ఆవిర్భా ప్రాయమయిన జీవితాలూ, మార్క్సిస్టు - లెనినిస్టు భావాలవ్యాప్తికి తో డ్పడ్డాయి అప్పుడే రాజకీయ చైతన్యం పొందివున్న యువకరంముందు మా ర్క్సిజం లెనినిజాన్ని పాటిలేని ఆకర్షణీయ విద్ధాంతంగా పిలు గా దింపడంలో తొలి కమ్యూనిస్టుల పాత్ర ఎంతోవుంది

అలాగే తొలినాటి ఎల్లవ సాహిత్యం పుస్తకాలూకూడా దారిత్రాత్మకమయిన పాత్ర వహించాయి

కాలం గడి కొద్దీ మార్క్స్ ఏంగెల్స్ లెనిన్ సిద్ధాంతకర్తల్ని వాస్తవాన్ని ప్రజలు కూడా అవగాహన చేసుకోగలిగారు

ఈ లోగా యువకరం విప్లవ కర్తవ్యంపై వున్న బాధ్యత పేమిటంటే మార్క్సిజం లెనినిజాన్ని సరిగా అవగాహన చేసుకొని సొన్న భావ్యం చెప్పుకోవడం మన దేశంలో ప్రజలంపైవున్న విదువ్వ ప్రత్యేక పరిస్థితులకు దాన్ని అన్వయించడం

కొత్త కమ్యూనిస్టుల కర్తవ్యం పూర్వమూ ఉదే యిప్పుడు కూడా యీ కర్తవ్యాన్ని వారు తమ ముందుంచుకోవల్సింపే వాళ్ళ కమ్యూనిస్టులుగా యింతకుముందు పెండి కాలేదు దురభిప్రాయాలతో కూడిన మన వమాజంలో సామ్రాజ్యవాద పోలీసు అదుపులో మన తొలి కమ్యూనిస్టు విప్లవ పార్టీకి చెందిన విస్తృత విప్లవ యోధులైన వద్యులు అనుభవించాల్సి వచ్చిన ఒడుదరినం, వెలి తదితర వాటిలూ వర్ణనాతీతం

మన దేశంలో విప్లవాత్మక పాయుత పోరాట పతంలో అడుగుపెట్టిన అరవరి భావాలు ఉదే కాకపోయినా కనిసం దాని ప్రధాన నాయకుడని ఘ్యాతం ఉదే

(ఉదుంకింపు చేర్చబడినది సీ రా)

అయి తే పై కొచ్చిన యువక విప్లవ యోధుల్లో యితను దీర్ఘకాలం దుర దృష్టవశాత్తూవున్న పరిస్థితులకు భిన్నంగా) ఎళ్ళ తరబడిగా కిష్టమరిసితుల్లో వీరోచిత పోరాటం జరిపి సాంఘిక మార్పుకోసం పోరాడి మహోన్నతమైన మార్క్సిజం - లెనినిజం కేతనాన్ని దృఢంగా పైకెత్తి పటిన వారి కమ్యూనిస్టుపార్టీల ప్రారంభమైన గొప్ప వారి మానాలున్నాయి అనేక సంవత్సరాల్లో పాత కమ్యూనిస్టులు వారికి ఉపదేశకులుగా ఉత్తేజకులుగా పోరాటంలో ఆచర్య ప్రాయులుగా ఉన్నారు

ఎళ్ళవిద్యాలయం తిదితరయువకేంద్రాల్లోని బూర్జువా వాతావరణంలో పైతం మేయా మార్టినెజ్ విల్లనలు మినహాయింపుల్లేకుండా అభినందన దృష్టితో చూడబడతారు వా దీక్షాదక్షత వి మ్ర శీలత పై వ్యక్తిత్వం ఆకట్టుకుంటి కారణంగా కమ్యూనిస్టులు విశేషంగా గౌరవింపబడుతున్నారు మన విప్ల వానికి వంబంధించిన గొప్ప గుణపాఠమిది ఈ అంశాలకి సంబంధించిన పాఠాల్ని దాత్మక ప్రమాణాన్ని ఒక వంక గుర్తిస్తూనే ఎలుపు ఈ విషయాన్ని అందరికి తెసుగ్రకపోవడం జరగకోంది తరిత్రను ఉన్నదున్నట్లుగా మనం గౌరవించాలి జరిగింది జరిగినట్లుగానే నెమరు వేసుకోవాలి

సీయోమ్ర్ స్థారీలో కేవలం ఏడు ఆయుధాలతో బాటిస్తా నియంత్రిత్వానికి వ్యతిరేకంగా ప్రారంభమైన పోరాటం రెండేళ్ళలో పెరిగి పెద్దదై బ్రహ్మాండమైన స్థాయికి చేరుకుంది విజయం తర్వాత విజయం సాధించిన ప్రజాదళం 80 వేల రైఫిళ్ళను కైవశం చేసుకున్నారు పోరాటపు చివరి దినానికి పాయుధ విప్లవ యోధుల సంఖ్య

కొత్త దృక్పథంలో చేనేత రంగం

(28 ఒక్కల రూపాయలవ్యయంతో ఆంధ్రప్రదేశ్ చేనేత భవనానికి కేంద్ర ఉప మంత్రి (శ్రీ విశ్వనాథ ప్రతాప్ సింగ్ నేడుశంకుస్థాపన చేస్తున్నారు. రాష్ట్రఆర్థికమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి కూడా యీ ఉత్సవంలో పాల్గొంటారు)

దేశ వ్యాప్తంగా 30 లక్షల మందికి పైగా చేనేత కార్మికులకు జీవనాధారమైన చేనేత రంగం త్రిబిసు పాలనా కాలంలో తీవ్రమైన అశ్రద్ధకు ఆ తర్వాత అనేక ఒడుదుడుకులకు లోనయింది.

మనిషి శరీరాకారంలో ఒకప్పుడు వస్త్ర ఉత్పత్తిలో మన చేనేత కళాకారులు ప్రపంచ వ్యాప్తిగా పేరొందారు విశ్వవిఖ్యాత మార్కోపోలో విశాఖపట్నం చెంతనేది దక్షిణ పీఠభూమి సాటిలేని మేటి శ్రేణికి చెందిన సున్నిత సుందర వస్త్రాలను తాను చూసింది ఈ గడ్డమీదనే అని అయన అన్నాడు సారి గూటిలోని సున్నితమైన దారం కలియికతో వస్త్రాలను అయన పోల్చి "ప్రపంచంలో విదేశాలకి చెందినవారైనా, మహారాజులైనా వగర్యంగా ధరించటానికి మన చేనేత వస్త్రాలు

శంకుస్థాపనోత్సవంలో పాల్గొనే ముఖ్యమంత్రి

శ్రీ జలగం వెంగళరావు

వస్త్రాలు చేనేతవస్త్రాలు అని అయన అభివర్ణించారు' జాతిపిత మహాత్మాగాంధీ కూడా మన చేనేత కళాకారుల ప్రతిభానైపుణ్యాన్ని ప్రశంసించాడు

ఇంతటి వంశస్పమైన, గర్వించదగిన కారణత్వం మన చేనేత రంగానిది బ్రిటిష్ హయాంలో దెబ్బతిన్న చేనేత రంగం ప్రోత్సాహానికి స్వాతంత్ర్యానంతరం కొంత శ్రద్ధ వహించిన మాట వాస్తవం.

కాని ఈ శ్రద్ధ కేవలం పాంఘిక పంక్షేమ దృక్పథంగా మాత్రమే ఉంటూ వచ్చింది కాబ్బాలిక ఉపశమనంగా అప్పుడప్పుడు రిబేటు ప్రకటిస్తూ చేనేత రంగాన్ని ప్రోత్సహిస్తామని అనుకుంటూ వచ్చారు ఇందువల్ల చేనేత రంగం ప్రభుత్వంలో పాంఘిక పంక్షేమ కాఖగా ఉంటూ వచ్చింది.

ఈ స్థితిలో చేనేత ఎగుమతికి దృక్పథంతో కొత్త గౌరవాన్ని పంపాదించటానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నాయకత్వంలో ఆయనఆశీర్వాదబలంతో చేనేత మంత్రి శ్రీ కె వి శేషులు భగీరథ ప్రయత్నము చేశాడు.

ఒకప్పుడు ప్రపంచఖ్యాతి గడించిన మన చేనేత రంగాన్ని ఒక పరిశ్రమగా అభివృద్ధి చేయవలసిన అవసరం వున్నదని ఆయన గ్రహించాడు ప్రతిపక్షాలు అధికారం దొక్కిన తరువాత స్వాతంత్ర్యానంతరం సంశ్లేష కార్యక్రమంలో ఒక కొత్తగా మాత్రమే తమకు గుర్తింపు లభించిన చేనేత కళాకారులు తరతరాలనుండి వారసత్వంగా వచ్చిన నైపుణ్యాన్ని విలువుకోవటంలో చేసిన విదువమైన కృషం వృధాకాకూడదని చేనేత కళాకారులు ఆత్మ గౌరవంతో, ఆత్మ విశ్వాసంతో వముచిత స్థానాన్ని పొందాలని శ్రీ శేషులు అనేక కార్యక్రమాలకు ప్రారంభించాడు ఇటీవల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో చేనేత పరిశ్రమను ప్రోత్సహించడం. చేతపరిశ్రమ అభివృద్ధికి కొత్త అవకాశాలను కల్పించింది

ఇప్పుడు దేశం మొత్తం వ్యవసాయం తరువాత పెక్కుమంది ప్రజలకు జీవనోపాధి కల్పిస్తున్నది చేనేత పరిశ్రమ అని గుర్తించాయి ఒక పరిశ్రమగా చేనేతరంగం అభివృద్ధి చెందాలంటే చేనేత వస్త్రాలను కొనాలని ప్రజలను చేసినంత మాత్రాన లాభంలేదని అధునిక అభిరుచులు అవసరాలకు తగినట్లు వస్త్రాలు



శ్రీ పిడతల రంగారెడ్డి

ఆర్థిక కాదామాత్యులు
రాష్ట్ర చేనేత భవన శంకుస్థాపనోత్సవ సభకు అధ్యక్షత వహిస్తారు



శ్రీ కె. వి. కేశవులు

రాష్ట్ర చేనేత కాఖ మంత్రి

మంత్రి భావించాడు కనుక మిలాతో పోటీ లేని విధంగా చేనేత రంగాన్ని అభివృద్ధి చేయటానికి కొత్త మార్కెట్ అవకాశాలను కనుగొనటానికి ఆయన ప్రత్యేక శ్రద్ధ వహించాడు

ఈ కృషిలో ఒక భాగంగానే చేనేత వస్త్రాల ఎగుమతి అభివృద్ధి వచ్చింది రడీమేడ్ దుస్తుల తయారీ, భారీ ఎత్తున వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, రాయలసీమకు ప్రత్యేక చేనేత సహకార సంఘం, మిల్ వస్త్రపరిశ్రమ అభివృద్ధి సంస్థ ఏర్పాటు ఈ చర్యలలో ఒక భాగం మాత్రమే మిల్ స్పిన్నింగ్ మిల్లుల స్థాపనకు ఉన్న నూలు మిల్లుల స్థాపనకు చేనేత రంగానికి అవసరమైన రంగుల రసాయనాలను ఉత్పత్తి చేయాలనే ఆలోచనకూడా వచ్చింది చేనేత రంగానికి అవసరమైన సాధనాలను కూడా మన రాష్ట్రంలోనే ఉత్పత్తి చేయటం-శ్రమగా చేనేత పరిశ్రమను విస్తృత స్థాయిలో అభివృద్ధి పర్చటానికి మార్గం కల్పించగలదని భావించాడు. చేనేత పరిశ్రమ ప్రమవ్యయాలను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేనేత పరిశ్రమ ప్రోత్సాహజనకంగావుంది వ్యవస్థీకృత, వికేంద్రీకృత రూపు, పిల్లు ఉన్నిరంగాలలోని వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి చేనేత వస్త్ర పరిశ్రమకూడా డైరెక్టరేటు కృషి చేస్తున్నది. వ్యవస్థీకృత రంగానికి సంబంధించినంతవరకు సహకార రంగంలో కొత్తగా నూలు మిలులు స్థాపించడానికి లైసెన్సులు పొందడంలో సఫలీకృతులయినారు సహకార, ప్రైవేటు రంగాలలో 8 మిలు మిల్లులు నెలకొల్పడానికి సంబంధించిన దరఖాస్తులు కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి అదిలాదాదు సంధ్యాలలో సహకార రంగంలో నూలు మిల్లులు నెలకొల్పడానికి రెండు సహకార సంఘాలను నమోదు చేయడానికి అప్పుడే చర్యలు ప్రారంభించాడు. వాటా ధనం వసూళ్ళ కార్యక్రమం చురుకుగా కొనసాగుతున్నది అదిలాదాదు సహకార నూలుమిల్లుకు ఇంతవరకు రు 9 లక్షలు వసూలు చేయగా సంధ్యాల నూలు మిల్లు రు 1 09 లక్షలు వసూలయింది

కేంద్రప్రభుత్వం లైసెన్సులు మంజూరు చేసే వాటిలోను, మంజూరు చేయమన్న వాటిలోను రాష్ట్రంలో కండెల సంఖ్య 5 19 లక్షల నుండి 1 90 లక్షలకు పెరిగింది దారం ఉత్పత్తి 4 50 కోట్లకు పెరిగింది తద్వారా దారం అవసరాల విషయంలో ఇంతర రాష్ట్రాలపై ఆధారపడవలసిన పని లేదు

విశేంద్రీకృత చేనేత రంగంలో పవర్ మగ్గాలు చేతి మగ్గాలు ఉన్నాయి. పవర్ మగ్గాలకు సంబంధించినంతవరకు, 197 - 75 లో 3,028 మగ్గాల ఏర్పాటుకు వర్కిట్లు అనించాయి వాటిలో 3,740 మగ్గాలు నెల కొల్పారు రాష్ట్రంలో పవర్ మగ్గాల పరిశ్రమ ఇంకా శైశవ దశలోనేవుంది అందువల్ల పవర్ మగ్గాల వర్కిటుదార్లకు ఆర్థికసహాయం వంటల నుండి సహాయం అందించడం ద్వారా కృషి జరుగుతున్నది రాష్ట్రంలో పవర్ మగ్గాల వస్త్రాల ఎగుమతి ప్రోత్సాహం జేయడానికి కృషి జరుగుతున్నది రాష్ట్రంలో పవర్ మగ్గాల వస్త్రాల ఉత్పత్తి కూడా పెరిగింది 1974 75 లో 1 14 కోట్ల మీటర్ల వస్త్రం ఉత్పత్తి ఉండగా

చేనేత ఎగుమతి అభివృద్ధికి 1974 75 లో క్రితం సంవత్సరం మాదిరిగానే కృషి జరిగింది 1974 75 లో అమలు జరిపిన కార్యక్రమాల ఫలితాలు 1975-76 లో అందుబాటులోకి వచ్చాయి సహకార రంగంలో నేసిన వస్త్రాలకు రు 249 14 లక్షల మేరకు పర ఎగుమతి సౌకర్యం కల్పించాడు

1974 75 లో ప్రాథమిక చేనేత వస్త్రాల సహకార సంఘాలు ఆధునిక పరికరాలు నేసిన రంగు రంగు డిజైన్లు సూచించడానికి ప్రత్యేక వర్గీకరణ క్రింద ఉత్పత్తి ప్రారంభించడానికి ప్రత్యేక సహాయం అందచేశారు ప్రాథమిక చేనేత వస్త్రాల సహకార సంఘాలు వడ్డీ రూపంలో చెల్లించిన రు 3 40 లక్షల మేరకు సబ్సిడీ కూడా ఇచ్చారు రు 1 00 లక్షల మేరకు సహాయం చేయడం ద్వారా 20 మూతపడిన సంఘాలను తిరిగి ప్రారంభించాడు.

పట్టు పరిశ్రమ పథకంక్రింద రాష్ట్రంలో పట్టు పురుగుల పెంపకానికి మార్కెటింగ్‌కు రు 2 00 లక్షల సహాయం కేటాయించారు. దాదాపు 4 00 లక్షల పట్టు కాయలను పట్టు పరిశ్రమల దాదులకు పరపకాచారు రాష్ట్రంలో మూడు లక్షల కిలోల పట్టుగూళ్ళ విస్తుకాయలు, రు 5 72 లక్షల టస్సార్ రీలింగ్ పట్టుకాయలు ఉత్పత్తి అయినాయి.

1973-74 లో స్వయం ఉపాధి పథకం క్రింద ప్రారంభించిన పథకాలను కొన్ని కారణాలవల్ల 1974 75 లో అమలు జరిపారు హైదరాబాదు, ఫామిడి, గుంటూర్లలో స్వయం ఉపాధి పథకం క్రింద మూడు దుస్తుల తయారీ యూనిట్లను ప్రారంభించారు.

పట్టు పరిశ్రమలో 100 మందివిరుద్యోగులయిన విద్యావంతులకు ఉపాధి కల్పించారు ఆదే విధంగా 250 మంది విరుద్యోగులయిన విద్యావంతులు పవర్ మగ్గాల నేతను చేపట్టారు

ఉపాధి ప్రోత్సాహక కార్యక్రమం క్రింద మరో 20 ప్రాథమిక దుస్తుల తయారీ యూనిట్లు, వాటి కార్యక్రమాలను సమన్వయం చేయడానికి ఒక ప్రెడరేషన్‌ను ప్రభుత్వం మంజూరు చేసింది అదు

ఆంధ్రప్రదేశ్ చేనేత పరిశ్రమ

సూత్రాల పథకం క్రింద మరో రెండు దుస్తుల తయారీ యూనిట్లను రాష్ట్రప్రభుత్వ పథకం ఏర్పాటు చేసింది చేనేత దారాన్ని దుస్తుల మార్పిడికి ఎగుమతి చేయడానికి మొత్తం రు. 30.19 లక్షల సహాయం అందజేయబడింది రు 77 లక్షల పెట్టుబడి వనరుతో ఏర్పాటు చేసే 100 అద్దం యూనిట్లు, 6 వైజింగ్ యూనిట్లకు వరుసగా రు 3.60 లక్షలు, 3 94 లక్షలు సహాయంగా అందాయి

1975-76 లో ఈ రంగం అనేక విషయాలను సాధించింది అంతకు ముందు సంవత్సరం పరిశీలను దృష్టిలో ఉంచుకుని కొత్త కార్యక్రమాలను ప్రారంభించాడు ఇతర రాష్ట్రాలలో నుండి పవర్ మగ్గాల వస్త్రాల దిగుమతిని నిరుపేసి, అవసరమైన దారం ఉత్పత్తిలను వస్త్రాల ఉత్పత్తిను వ్యయం పమృద్ధిని సాధించే దృష్టితో శేంద్రీకృతమైన చేనేతపరిశ్రమకు, వికేంద్రీకృతమైన పవర్ మగ్గాల పరిశ్రమకు ప్రత్యేక సహాయం అందజేస్తూ ప్రత్యేకశ్రద్ధ వహించడం జరుగుతున్నది గత సంవత్సరం నిర్దేశించిన కొత్త నూలు మిలు ఏర్పాటుకు సాధారణ వ్రణాళిక క్రింద, అరు సూత్రాల పథకం క్రింద రు. 22 57 లక్షల మేరకు ఋణాధనంగా అదనపు సహాయం అందజేయాలని ప్రతిపాదించాడు. పవర్ మగ్గాల వర్కిట్లుగల వ్యక్తుల వంపుల ఆర్థిక సహాయం పొందడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వ వరంగ ఒక సహకార సంస్థను ఏర్పాటు చేస్తున్నారు 1975-76లో 3000 పవర్ మగ్గాలను ఏర్పాటు చేయాలని తలపెట్టాడు.

రాష్ట్రంలో చేనేత పరిశ్రమను క్రమ పద్ధతిలో అభివృద్ధి పర్చడానికి, ప్రైవేటు రంగంలోని చేనేతపరిశ్రమను అదుకోడానికి పట్టు పరిశ్రమ అభివృద్ధిని క్రమబద్ధం చేయడానికి ఒక కోటి రూపాయల మూలధనంతో వస్త్ర పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు 1975 76 సంవత్సరంలో మరో రు 25 లక్షలు పెట్టుబడి పెడతారు. చేనేతపనివారలు కేంద్రీకృతమై ఉన్న ప్రాంతాలలో ఉత్పత్తి, నేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని యీ కార్పొరేషన్ చేపట్టింది. చేనేత వస్త్రాలను దుస్తులుగా మార్చి ఎగుమతి చేయడానికి విదేశాల నుండి ఆర్డర్లు కూడా యీ కార్పొరేషన్ పేకరించింది ఇప్పటికి రు 25 00 లక్షల మేరకు ఆర్డర్లు పేకరించారు. వ్రస్తుత ఆర్థిక సంవత్సరం అంతం నాటికి మరో రు 75.00 లక్షల మేరకు ఆర్డర్లు అందవచ్చు

మూత పడిన 100 సంఘాలను తిరిగి ప్రారంభించి నడిపించేటట్లు చేసే కార్యక్రమాన్ని కూడా అమలు జరుగుతున్నాడు.

మార్కెట్ ధరలు

విజయవాడ ఇవరి 30

• విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నెలు అందజేసిన 29 1-76 నాటి లోకు ధరలు (క్వింటాల్‌కు పంచి ఖర్చులు,పన్నులు మినహా)

ధాన్యం

	పసుపు-ఆక్కుబ్బు	
విజయవాడి	96 00	86.00

బియ్యం

విజయవాడి (పాతవి)	165 00	145.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడి	120.00	190.00
రాజమండి	—	185 00
గుంటూరు	130 00	190 00
	పెసలు	శనగలు
విజయవాడి	180.00	200.00
రాజమండ్రి	140 00	—
గుంటూరు	120.00	195.00

ధనియాలు

విజయవాడి	385.00

బొంబాయి

బంగారం స్టాండర్డ్	
10 గ్రాములు	547
పెండి (కిలి)	1119

గుప్తరోగ నివారణ



(Sex SPECIALIST)

నవీన వైజ్ఞానిక విధానంతో ప్రభుత్వము తారిచే నమోదు కాబడిన భారతదేశంలో సు ఎవిద్ధ గుప్తరోగ వైద్య నిపుణులు డాక్టర్ జున్ను గారిచే ఏ రకమైన గుప్తరోగమైనా సుఖవ్యాధి మైనా మనోవైజ్ఞానిక రీతిలో వ్యాధి పూర్తిగా వివారణ చేయబడును

డాక్టర్ జున్ను (ప్రభుత్వ రిజిస్టర్డు)తో సంప్రదించు వేళలు ఉ॥ 9-00గం॥ నుండి రాత్రి 8 00 గం॥ వరకు జయ్ డిస్పెన్సరీ, కాంతి ఓపీర్ లాడ్జి రూమ్ నెం 1' అలంకార్ హోటల్ వ్రక్కు, ఏలూరురోడ్, విజయవాడ-2

కృష్ణాజిల్లా పంచాయతీ సమితి వజ్రాలయా ఆర్ట్ ప్రెస్

తప్పక చూడండి! పాంపంటులు

నిర్మాత-జి.అదిశేషగిరిరావు, కథ చిత్రకత్వం-మిద్దె.చంద్రశేఖరరెడ్డి, సంభాషణ-పాటలు-పాలగుమ్మి పద్మరాజు, ఛాయాగ్రహణం-పి.ఎస్.ప్రకాశరావు, కళ-బత్తుల సుబ్బారావు, నృత్యం-పసుమర్తి కృష్ణమూర్తి, సంగీతం-ఘంటసాల వెంకటేశ్వరరావు, దర్శకత్వం-పి.చంద్రశేఖరరెడ్డి

తోరకరామ నవభారత్ ప్రతారకరాజు



శ్రీమతి ఇందిరాగాంధి చైతన్యమయ దశాబ్దిపాలన ఉత్సవాల సందర్భంగా

ఇందిరాగాంధి చేనేత భవనం

శంకుస్థాపన ఉత్సవం

గత సంవత్సరంలో

- చేనేత పరిశ్రమను జీవనోపాధిగా స్వీకరించిన 30 లక్షల చేనేత కళాకారులలో స్వావలంబన దృక్పథాన్ని పెంపొందించడానికి, ఒక పరిశ్రమగా చేనేత రంగాన్ని అభివృద్ధి చేయడానికి మూడు కోట్ల రూపాయలకు పైగా కేటాయించడం జరిగింది.
- సహకార రంగంలో చేనేత కళాకారులకు రాయలసీమకు ప్రత్యేక చేనేత సహకార సంఘ స్థాపన, సహకార రంగం పరిధిలోకి రానివారికి ప్రత్యేక ఏర్పాటు, ఉత్పత్తి-మార్కెటింగ్ వ్యవహారాలను సమన్వయం చేయడానికి రాష్ట్ర జౌళి పరిశ్రమాభివృద్ధి సంస్థస్థాపన జరిగాయి. ఉన్ని, నూలు ఉత్పత్తి కర్మాగారం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగింది.
- ఆధునిక అభిరుచులకు అనుగుణంగా ఉత్పత్తిని పెంచడానికి, మార్కెట్ అవసరాలను మెరుగు చేయడానికి రెడిమేడ్ వస్త్రాల తయారీకి భారీ యెత్తున కృషి ప్రారంభమైంది.
- చేనేత వస్త్రాల ఎగుమతికి ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ సంవత్సరం ఐదు కోట్ల రూపాయల మేరకు ఎగుమతి లక్ష్యం నిర్ణయించడం జరిగింది.
- పిల్కు పరిశ్రమాభివృద్ధికి భారీ కార్యక్రమం అమలు జరుగుతున్నది. ఆరువేల ఎకరాలలో మల్బరీ పేద్యం ప్రారంభమయింది. మరో వాలుగు వేల ఎకరాలు మల్బరీ పేద్యం క్రిందా రానువ్నాయి.

ఇప్పుడు

- చేనేత రంగంలో వివిధ సంస్థల కార్యాలయాలకు స్వంత భవనం నిర్మాణానికి నేడు శంకుస్థాపన జరుగుతున్నది. చేనేత కళాకారులకు గృహవసతి తల్పనకూ పథకాలు రూపొందుతువ్నాయి.
- చేనేత పరిశ్రమ కొత్త చైతన్యంతో, విశ్వాసంతో ఉజ్వలభవిష్యత్తుకు ముందడుగు వేస్తున్నది.

వ్యవసాయం తరువాత ఎక్కువమంది పనిచేస్తున్న పరిశ్రమ చేనేత పరిశ్రమ. చేనేత పనివారికి తమ వృత్తికి అవసర మయ్యే వస్తువులను సరసమైన ధరలకు అందించటం జరుగుతుంది చేనేత విషయాలను చూచేందుకు ప్రత్యేకంగా ఒక చేనేత అభివృద్ధి కమిషనరును నియమిస్తారు చేనేత పనివారికి మరింత రక్షణలు కల్పించే ఉద్దేశ్యంతో చేనేత మగ్గాలకు కొన్ని రకాల ఉత్పత్తులు కేటాయింపు చేసే విధానాన్ని తగువిదంగా సవరించటం జరుగుతుంది

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటరీ అండ్ పబ్లిషరీ : టి. వెంకటేశ్వరరావు; ఎడిటరీ : పి. రామచారి. ముద్రణ స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-520004 R. No. 1138/57